జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 9-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 242 పేజీలు: 4 వెల : రూ.7



# శాలిహుండం.. జనసంద్రం

*** వంశధారలో స్వామి వారి చక్రతీర్థస్నానం * వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి8 (వార్త):** గార మండలంలోని శాలిహుండం కొండపై కొలువైన కాళీయమర్దన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శ్వేతగిరి కొండపై ఎటుచూసిన భక్త జనం గోవింద నామస్మరణతో మార్మోగింది. ప్రతి ఏడాది భీష్మ ఏకాదశి రోజున స్వామి వారిని మొక్కుకుంటే మరో ఏడాది లోపే వేణుగోపాలస్వామి కోర్కెలు తీరుస్తారని ప్రగాఢ విశ్వాసం. తరతరాలుగా భక్తులు ఈ యాత్రకు పెద్ద ఎత్తున ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా సమీప ఒడిశా నుంచి తరలివస్తుంటారు. శనివారం శ్వేతగిరి భక్తజనంతో కిటకిటలాడింది. శుక్రవారం రాత్రి నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. స్వామివారి నిజరూప దర్శనంతో పాటు తిరువీధులలో భక్తులు పాల్గొన్నారు. మేళతాళాలతో ఉత్సవమూర్తులను పల్లకిలో కొండదిగువన ఉన్న వంశధార నదికి తీసుకెళ్లి చక్రతీర్థస్నానం చేయించారు. అప్పటికే అక్కడకు చేరుకున్న వేలాదిమంది భక్తులు స్వామివారితో పాటు నదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. తిరిగి కాలినడకన కొండపైకి చేరుకొని వేణుగోపాలుడిని దర్శించుకున్నారు. కొండ మధ్యలో ఉన్న వీరవసంతేశ్వర, కొండ కిందన ఉన్న నర్సింహ, వేంకటేశ్వర, వరదరాజస్వాములను కూడా భక్తులు పూజలు చేశారు. వంశధార నదిలో చక్ర తీర్థ స్థానాలకు గార మండలం వైపు నుంచే కాకుండా పోలాకి, నరసన్నపేట మండలాలనుంచి భక్తులు భారీగా తరలిరావడంతో వంశధార నదీ ప్రాంతం జనసంద్రంగా మారింది. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. దూరప్రాంత భక్తులు ఆటోలు, ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాల్లో శ్వేతగిరికి తరలివచ్చారు. భక్తులు రెండుమెట్ల మార్గాలతో పాటు ఘాట్‌రోడ్ గుండా ఎత్తయిన కొండపైకి చేరుకున్నారు. క్షీరాభిషేకం అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు ధరించి బంగారు ఆభరణాలతో అలంకరించారు. అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. శాలిహుండం సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, ఆలయ ధర్మకర్తలు సుగ్గు మధురెడ్డి, కొంక్యాన మురళీధర్, వేణుగోపాల్ భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టారు. ప్రధాన అర్చకులు మహేంద్రాడ రవికుమార్ శర్మ, వేణుగోపాల్ శర్మ, సాయికుమార్ శర్మ స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఈనెల 12 న స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

## జాతరలో అపశృతి

శాలిహుండం కొండపై శనివారం జరిగిన జాతరకొచ్చిన ఓ వృద్ధురాలు మృత్యువాత పడ్డారు. సారవకోట మండలం అంగూరు గ్రామానికి చెందిన పాత్రుని వడ్డెమ్మ(62) కుటుంబ సభ్యులతో కలిసి శాలిహుండం వచ్చారు. వంశధార నదిలో స్నానం చేస్తుండగా అస్వస్థతకు గురై మృతి చెందింది.

# వైభవం.. అరటి గెలల ఉత్సవం

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8 (వార్త):** చెట్లతాండ్ర గ్రామంలో అరటి గెలల ఉత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. ప్రతియేటా అంగరంగ వైభవంగా నిర్వహించే భీష్మ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం నుండి చెట్లతాండ్ర గ్రామంలోని పరావస్తు అయ్యవారు లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో ప్రారంభమైన ఉత్సవాలకు, రెండు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు వేకువజాము నుండే భక్తులంతా ఇతర జిల్లాల నుండి, ఒరిస్సా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, కర్ణాటక రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చారు. స్వామి వారికి సమర్పించడానికి గాను మొక్కుకున్న అరటి గెలలు తీసుకువచ్చిన వారంతా వాటిని కట్టేందుకు పోటీపడ్డారు. ఈ ఉత్సవాలలో సుమారుగా 6 వేలకు పైగా అరటి గెలతో పందిరి నిండిపోయింది. వెయ్యి గెలలతో ఉన్న పందిరి ఒక్కసారిగా కూలిపోయింది. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.




జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

## విద్యార్థి ధనుష్‌కు సాయం



**మందస, ఫిబ్రవరి 8(వార్త):** మందసలోని పొందర వీధికి చెందిన విద్యార్థి పొందర ధనుష్‌కు దాతల సాయంతో మరో జన్మ దక్కింది. హృదయ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న ఈ పేద విద్యార్థి.. దాతల సాయంతో పుట్టపర్తిలోని శ్రీసత్యసాయిబాబా ఆసుపత్రిలో శస్త్ర చికిత్స, వైద్యం, మందులతో ధనుష్ ఆరోగ్యంగా మందసకు చేరుకున్నాడు. ధనుష్ పుట్టినరోజు శనివారం కావడంతో మందసకు చెందిన కొమ్మాజోస్యుల సీతారామశర్మ(రవిసాయి), ప్రభాకర్పట్నాయిక్, హేమంత్, ఆనంద్, శంకర్ లు ధనుష్ ఇంటికి వెళ్లి, ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దుస్తులు, పండ్లు, కొంత నగదు అందజేశారు. ధనుష్ భగవంతుని దయతో తొందరగా కోలుకున్నాడని, సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా అమర్‌నాథ్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 8(వార్త):** శ్రీకాకుళంలోని ఏపీ ఎన్జీఓ హోంలో పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా మెట్ట అమర్ నాథ్ ఎన్నికయ్యారు. కొత్త కార్యవర్గంలో జనరల్ సెక్రటరీగా గొండు తిరుమల రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా వై. జ్యోతి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. రాము, ట్రెజరర్ గా వైఎస్సార్. మూర్తి, జాయింట్ సెక్రటరీలుగా పోలాకి మోహన్, కె.వినోద్, బి.రామకృష్ణ, ఎం. ప్రహ్లాద్, వైస్ ప్రెసిడెంట్లుగా జి. శ్రీనురెడ్డి, పి. సోమేశ్వరరావు, బెహరా హిమబిందు, ఎం. శాంత కుమారి చోటు దక్కించుకున్నారు. వీరందరీ ఎన్నికనూ ఆమోదిస్తూ మిగతా సభ్యులు తమ ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారిగా బడగల పూర్ణ చంద్రరావు, సహాయ ఎన్నికల అధికారిగా బి.నవీన్ వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్జీఓ సంఘ జిల్లా అధ్యక్షులు, జేఏసీ ఛైర్మన్ హనుమంతు సాయిరాం అభినందించారు. కార్యదక్షతతో నూతన కార్యవర్గం పనిచేయాలని ఆకాంక్షించారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మెట్ట అమర్ నాథ్ తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష పోరాటాలు చేసేందుకు సిద్ధమని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు, ఎన్నికల అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా పూర్వ అధ్యక్షులు బీవీ రమణ, పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం (జిల్లా పరిషత్) అధ్యక్షులు దుంపల అప్పన్న, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం జాయింట్ సెక్రటరీ మోహన్ బాబు, ఎంపీడీఓ నిశ్చల,ఈఓఆర్డీ కె.సూర్యనారాయణ పాల్గొన్నారు.




## భాస్కరరావును సన్మానించిన వెంకయ్య

**మందస, ఫిబ్రవరి 8(వార్త):** సొండిపూడి గ్రామానికి చెందిన మల్లారెడ్డి భాస్కరరావుకు అరుదైన అవకాశం దక్కింది. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు చేతులమీదుగా భాస్కరరావు సన్మానం పొందారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ స్థాపించి, భాస్కరరావు దివ్యాంగులకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి, ఈ సన్మానం జరిగింది. విజయనగరం జిల్లా కొత్తవలస మండలంలోని మంగళపాలేంలో శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్టు 27వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి హాజరైన వెంకయ్యనాయుడు దివ్యాంగులకు సేవలందిస్తున్న పలువురిని సత్కరించారు. శ్రీకాకుళం జిల్లాలోని ఓ మారుమూల ప్రాంతమైన మందస మండలంలోని సొండిపూడి కేంద్రంలో దివ్యాంగుడైన మల్లారెడ్డి భాస్కరరావు అందిస్తున్న సేవలను మాజీ ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా సన్మానం పొందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి, గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ రాపర్తి జగదీష్బాబు, స్థానిక పెద్దలు పాల్గొన్నారని తెలిపారు.

## కన్నుల పండువగా రామాలయ ప్రతిష్ఠ





**వంగర, ఫిబ్రవరి 8(వార్త):** కింజంగి ఆర్ ఆర్ కాలనీలో కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభోగంగా ముగిసింది.గత మూడు రోజులు గా ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం జరుగుతున్న విషయం తెల్సిందే. శనివారం ఆలయంలో శ్రీరామాసీతా లక్ష్మణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితులు అరసవల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. "విగ్రహ, యంత్ర, కలశ, ధ్వజ ప్రతిష్ట కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని అందరూ కలిసి పాల్గొని పూజలు అభిషేకాలు చేసి హోమం నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన చేపట్టారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొత్స వాసుదేవరావునా యుడు, మాజీ ఎంపీపీ పైల వెంకటరమణ, మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉదయాన మురళీకృష్ణారావు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మజ్జి గణపతి, లచ్చుబుక్త కృష్ణమూర్తి, బి.రవి, రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ బలిజి రెడ్డి శ్రీని వాసరావు, జీ.కె నాయుడు, ఆదినారాయణ, సత్యం నాయుడు, ముకుంద, బలరాం, పండు, బలగ పోలి నాయుడు, కంబోతుల రమణ, ఎం.గణపతిరావు, పలు గ్రామాలకు చెందిన నాయకులు, భక్తులు, ప్రజలు అధి సంఖ్యలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు భాస్కరరావు ఆకస్మిక మృతి



**మందస, ఫిబ్రవరి 8(వార్త):** నర్సింగపురం పంచాయతీ దేవుపురం గ్రామానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు చెందిన పినకాన భాస్కరరావు ఆకస్మికంగా మరణించారు. పలాస మండలంలోని చినంచల గ్రామంలో సుదీర్ఘ కాలంపాటు ఆయన ఉపాధ్యాయునిగా పని చేసి, ఉద్యోగ విమరణ చేశారు. భాస్కరరావు కాంగ్రెస్ పార్టీ అభిమానిగా, కార్యకర్తగా, నాయకునిగా పని చేశారు. ఆయనకు భార్య కేశమ్మ, ముగ్గురు కుమార్తెలు భాను, విద్యావతి, రాధిక ఉన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంతాపం వ్యక్తం చేసిన వారిలో హనుమంతు బొర్జ, సర్పంచ్ గేదెల పద్మనాభం, ఉప్పాడ రాజారావు, బిడిమి సోమేశ్వరరావు, పినకాన ఉమాశంకర్, పినకాన ధర్మారావు, తమిరి శోభన్ బాబు, మల్ల నిరాకర్, మందస వైస్ ఎంపీపీ సీర ప్రసాద్ గ్రామస్తులు ఉన్నారు.

## తండేల్ సినిమాను ఆదరించండి



**సోంపేట, ఫిబ్రవరి 8(వార్త):** తండేల్‌ను మత్స్యకారులందరూ తమ జీవన చిత్రంగా అని భావించి కుటుంబ సభ్యులు లుతో కలిసి చూసి ఆదరించాలని తీరప్రాంత మత్స్యకార ఐక్యవేదిక ఇచ్ఛాపురం అధ్యక్షుడు బడే తమ్మారావు మత్స్యకారులకు విజ్ఞప్తి చేసారు. సోంపేట మండలం ఎకువూరు గ్రామానికి చెందిన తమ్మారావు సముద్రంలో వేటే ఆధారంగా బతుకుతున్నారు .ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమాను కొంత మంది ( ఇదే సామాజిక వర్గానికి చెందిన వారు ) రాజకీయ కోణంలో విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మత్స్యకారులు జీవన చిత్రాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారని తెలుగు సినీ చరిత్రలో మత్స్యకారులకు సంబంధించి ఇటువంటి నేపథ్యం ఉన్న సినిమా రాలేదని . ఈ చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్ సంధర్భంగా ఈ చిత్రానికి మూల కారణం అయిన కె మత్స్యలేసం గ్రామానికి చెందిన మత్స్యకారులకు ఈవెంట్స్ లో అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని అన్నారు.థియేటర్లు కు వెళ్లి సినిమా చూసి మరో పదిమంది చూసేలా ప్రోత్సాహించాలని అన్నారు. మత్స్యకారుల జీవన పరిస్థితులు తెలుసుకుని నెలరోజుల పాటు వారితో సావాసం చేసి మనతో మమేకమై ఈ చిత్రంలో నాగచైతన్య నటించడం మన సామాజిక వర్గానికే గర్వంగా ఉందని అన్నారు . మత్స్యకార మహిళగా సాయిపల్లవి అద్భుతమైన నటన ప్రదర్శించిందని ,దేవిశ్రీప్రసాద్ సంగీతం సినిమాకు హైలైట్ అన్నారు. సినిమాలో ఎక్కడా రాజకీయ నీడ పడకుండా దర్శకుడు మొండేటి చందు అద్భుతంగా తీసారని దర్శకుడు ,నటీనటులు ,అల్లు అరవింద్ ,జిల్లా వాసి కార్తీక్ లకు అభినందించారు.

## బుచ్చిన్నాయుడును పరామర్శించిన కూటమి నాయకులు



**వంగర, ఫిబ్రవరి 8(వార్త):** కింజంగి ఆర్ఆర్ కాలనీ చెందిన టీడీపీ ముఖ్య కార్యకర్త కోడూరు బుచ్చినాయుడును శనివారం మాజీ ఎంపీపీ పైల వెంకట రమణ, టీడీపీ మండల సీనియర్ నేత ఉదయాన మురళీ కృష్ణారావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మనోధైర్యాన్నినిచ్చారు. వీరితో పాటు శ్రీహరిపురం టీడీపీ కార్యకర్తలు బెవర కాశినాయుడు, గార సన్యాసినాయుడు, నాయకులు ఉన్నారు.

## పీఎంశ్రీ పాఠశాలలు తనిఖీ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8(వార్త):** పీఎంశ్రీ పాఠశాలలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాసనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంఈఓ-2 ఎస్.విశ్వనాథం శనివారం పరిశీలించారు. బిల్స్ అన్ని యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో చెప్పారు. గణితంలో భయం పోయేలా ఎక్కువ మార్కులు ఎలా సాధించాలో చెప్పారు. తరువాత పి.శాసనం ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామార్థ్యాలును పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఎ.చిరంజీవి, ఎన్.విశ్వనాథం పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టండి




**మెళియాపుట్టి, ఫిబ్రవరి 8(వార్త):** గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సమావేశాన్ని స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు సవర ఆదినాయడు పలాస నుంచి టెక్కలి మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్దరించాలని కోరినప్పటికీ సంబంధిత ఆర్టీసీ సిబ్బంది సైతం సమావేశానికి హాజరు కాకపోవడంతో సమస్యను ఎంపీడీవో సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశానికి ఐటీడీఎ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తోపాటు పలు కీలకమైన శాఖలు గైర్హాజరు పై సభ్యులు ఆగ్రహాన్ని వ్యక్తం చేయగా ఎంపీడీవో వారు గైరహాజరుకి గల కారణాలను తెలుసుకొని చర్యలకై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలను న్నట్టు తెలిపారు. 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ప్రారంభమైనప్పటికీ అధిక సంఖ్యలో అటు ప్రజాప్రతినిధులు,ఇటు అధికారలు గైర్హాజరవ్వడంతో సమావేశంలో సభ్యులు అసహనాన్ని వ్యక్తం చేశారు. దీంతో అధికంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమావేశానికి గైర్హాజరు కావడంతో సంతకాలకే సమావేశం అన్న చందంగా తయారైందని పలు విమర్శలు వినిపించాయి. ఈ మండల సమావేశంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## తెలుగు వెలుగు జిల్లా అధ్యక్షులుగా ధనంజయ రెడ్డి



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8(వార్త):** టీ బరంపురం గ్రామానికి చెందిన ప్రముఖ జానపద సంగీత కళాకారుడు తిప్పన ధనుంజయ రెడ్డి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా నియమితులైనట్టు సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పాలొజు రాజకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తనమీద నమ్మకం తో జిల్లా అధ్యక్షులు గా నియమించిన వ్యవస్థాపక ఆర్గనైజషన్ వారికీ ధనుంజయ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. జాతీయ వ్యవస్థ లో జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన ధనుంజయ రెడ్డి కి మహతి సాంస్కృతిక సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు, కళా భారతి కళాకారుల సంఘము ఇచ్ఛాపురం, కవిటి,కంచిలి, సోంపేట కళాకారులు అభినందనలు తెలియజేసారు.



## అన్న క్యాంటీన్‌కు రూ.20,000 విరాళం

**ఆమదాలవలస, ఫిబ్రవరి 8(వార్త):** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో రైతు బజార్ పక్కన ఉన్న అన్నా క్యాంటీన్కు రిటైర్డ్ వెటర్నరీ జూనియర్ డాక్టర్ గొల్ల . మల్లేశ్వర రావు రూ.20,000 చెక్కును శనివారం ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. విశ్రాంత మండల పరిషత్ అభి

## చెన్నైలో వలస కూలీ మృతి



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8(వార్త):** మర్రిపాడు పంచాయతీ శెలగపేట గ్రామానికి చెందిన తామాడ సింహాచలం (55) అనే వలస కూలీ శనివారం చెన్నైలో మృతి చెందాడు. జీవనోపాధి కోసం చెన్నై వెళ్లి అక్కడ పైపులైన్ పనులు చేస్తుండగా ట్రెంచు కూలిపోయి మృతి చెందాడు. మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులకు సహచర వలస కూలీలు తెలియజేయడంతో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన నాయకులు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 8(వార్త):** శాసనసభ పియుసి కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే కూన రవికుమార్ ను నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ప్రాజెక్ట్ ఆయకట్టు కమిటీ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## భక్తి, శ్రద్ధలతో భీష్మ ఏకాదశి వేడుకలు



**మందస, ఫిబ్రవరి 8(వార్త):** భీష్మ ఏకాదశి వేడుకలు మందస మండలంలో భక్తి, శ్రద్ధలతో జరిగాయి. వేకువజాము నుంచే ఆలయాల్లో భక్తులు దర్శనాలు చేసుకున్నారు. మందస పట్టణంలోని శ్రీవాసుదేవపెరుమాళ్ ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. విష్ణు సహస్ర నామార్చనను అండాళ్ళి నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవుని అందంగా అలంకరించారు. స్వామిని దర్శించుకున్న భక్తులు తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. బొగాబందలోని యోగాశ్రమంలో కూడా భీష్మ ఏకాదశి సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. పలు గ్రామాల్లో ఉదయం నుంచే భజన బృందాలు ఆలయాల్లో సంకీర్తనలు, భజనలతో ఆకట్టుకున్నాయి.

## నులిపురుగుల నివారణ పోస్టర్ ఆవిష్కరణ

**భామిని, ఫిబ్రవరి 8(వార్త):** భామిని మండలంలోని బత్తిలి, భామిని, బాలేరు పీహెచ్సిలలో ఉన్న వైద్య సిబ్బందికి ఆల్బెండజోల్ మాత్రలు ఆవశ్యకతపై వైద్యులు శనివారం అవగాహన కల్పించారు. ఈ నెల 10వ తేదీ నుంచి నులిపురుగుల నివారణ కార్యక్రమం సందర్భంగా ఈ వాటి ఆవశ్యకతపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం పీహెచ్సిలలో నులిపురుగుల నివారణకు సంబందించిన ప్రచార పోస్టర్లను వైద్యులు ఆవిష్కరించారు.




# ఢిల్లీలో బీజేపీ విజయంపై సంబరాలు






**మందస, ఫిబ్రవరి 8(వార్త):** దేశ రాజధాని ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం పట్ల ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఎన్నికల ఫలితాలలో తిరుగులేని ఆధిక్యత కనబర్చి 48 సీట్లు సాధించడంతో మందస మండలంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నాయి. మందస అమ్మవారి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మందస మండల అధ్యక్షుడు తెలుకుల సురేష్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలో దేశవ్యాప్త ఫలితాలు సానుకూలంగా ఉన్నాయని, డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఢిల్లీ అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బి.జె.పి నాయకులు పొందర దుదిష్టిపాత్రో, రట్టి లక్ష్మణరావు, వైకుంఠ రావు, రౌతు చిరంజీవి, హడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పలాస, ఫిబ్రవరి 8(వార్త):** దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంలో నేడు విడుదలైన ఎన్నికల ఫలితాల్లో 48 స్థానాలతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగాపలాస నియోజకవర్గ కన్వీనర్ శ్రీ రామానంద స్వామి అధ్యక్షతన శనివారం సాయంత్రం ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశమంతటా కాషాయి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి పై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. బిజెపికి ఎవరు పోటీ కాదని, బిజెపికి బిజెపియే పోటీని, ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు గొల్లంతయ్యాయని చెప్పారు. విజయం కోసం ప్రధాన మంత్రి మోడీ నాలేని కృషి చేశారని చెప్పారు. ఢిల్లీ విజయం పట్ల దేశ ప్రజలకు అంకితం ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలాస పట్టణ బిజెపి అధ్యక్షులు వైశ్యరాజు మోహనరాజు, బిజెపి నాయకులు, కోర్రాయి బాలకృష్ణ, తమ్మి నాన మాధవరావు, కొత్తకోట జనార్ధన రావు, బుర్జిపేట హరికృష్ణ, గుంట అప్పారావు, బోండా శ్రీనివాసరావు, బేవర షణ్ముఖరావు, హనుమంతు రామారావు, లవకుశ పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8(వార్త):** దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ విజయం పట్ల ఆ పార్టీ జిల్లా ట్రేడ్ సెల్ అధ్యక్షుడు జి.సాయికామేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వని దేశం కోరుకుంటుందన్నారు. ఆమ్ ఆద్మీకి కాంగ్రెస్‌కి కాలం చెల్లిందన్నారు.



# కాంగ్రెస్ ఒంటెద్దు పోకడతోనే ఢిల్లీలో బీజేపీ గెలుపు

**-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నేత హరనాథ్**



**పలాస, ఫిబ్రవరి 8(వార్త):** ఢిల్లీలో మతతత్వ పార్టీ గెలుపునకు కాంగ్రెసు ఒంటెద్దు పోకడలే దోహదపడ్డాయని, కేవలం 5% ఓట్లతేడాతో ఆప్ ఓడిపోయిందని, గట్టి ప్రతిఘటన ఇవ్వగలిగిందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇది ప్రాంతీయ పార్టీలకు తీరని దెబ్బ అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు వన్ నేషన్ వన్ ఎలక్షన్ అద్భుతమని కీర్తించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రాంతీయ పార్టీల హక్కుల కోసం పొరాడిన ఎన్టీఆర్ ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా బాబు వ్యవహరిస్తున్నారని భవిష్యత్తులో తెలుగుదేశం మోడీ తెచ్చే ఒన్ నేషన్ ఒన్ ఎలక్షన్ డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే తెలుగుదేశంపార్టీఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మతోన్మాద ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా ఇండియా కూటమి బలోపేతం చేయవలసిన ఆవశ్యకత గుర్తించాలని కోరారు. మోడీ అమిత్ షా పాలనలో అప్రకటితఎమర్జెన్సీ రాజ్యమేలుతోందని మణిపూర్ నుండి చత్తీస్గడ్ వరకు నరమేధం కొనసాగుతూ అటవీ భూములనుండి ఆదివాసీలను వారికి మద్దతు ఇచ్చే విప్లవకారులను అక్రమ ఎన్కౌంటర్ల పేరుతో హతమారుస్తున్నారని దీన్ని వ్యతిరేకించాలని హరినాథ్ విజ్ఞప్తి చేశారు. పొట్టకూటి కోసం అమెరికా వెళ్ళిన భారతీయులను వలసదారులుగా వెళ్ళగొట్టే క్రమంలో కాళ్లకు చేతికిసంకెళ్లు వేసి సైనిక విమానాల్లో తరలించటం అమానుషంగా పేర్కొన్నారు. మోడీ ట్రంప్ వెన్ను తట్టానని గొప్పగా భుజాలు ఎగరేసిన సందర్భాలు ఉన్నాయని భారతీయులను అగౌరపరుస్తుంటే నోరు మెదపకపోవడం ఆయన చర్యలను ఖండించకపోవడం గర్హనీయమన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ట్రంప్ చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 9వ తేదీన ఐసా, ఆర్ వై ఏ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్నట్లు దీన్ని విజయవంతం చేయాలని, ప్రజాస్వామిక, లౌకిక శక్తులకు విద్యార్థి సంఘాలకు హరినాథ్ విజ్ఞప్తి చేశారు.

# అప్పయ్యదొర సేవలు చిస్మరణీయం



**పలాస, ఫిబ్రవరి 8(వార్త):** అప్పయ్య దొర సేవలు చిస్మరణీయంని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శ్రీకాకుళం మాజీ పార్లమెంట్ సభ్యులు, కీ,శే, హనుమంతు అప్పయ్యదొర గారి 90వ వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలాస వైసీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి శనివారం నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్లో అనర్గళంగా ఆయన చేసిన ప్రసంగాన్ని నేటితరానికి కూడా గుర్తు ఉంటుందని చెప్పారు. హనుమంతు అప్పయ్యదొర శ్రీకాకుళం జిల్లాకు చెందిన రాజకీయనాయకులు.తొలత టీడీపీ, ఆ తర్వాత కాంగ్రెస్, చివరగా జై సమైక్యాంధ్ర పార్టీకి సేవలందించారు. రెండు సార్లు ఎంపీ, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన 1984-89 కాలంలో శ్రీకాకుళం లోక్‌సభకు ఎంపీగా వ్యవహరించారు. అటుపై టెక్కలి అసెంబ్లీ స్థానం నుంచి రెండు సార్లు గెలుపొందారుని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శిష్ఠ గోపి, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ, జిల్లా సెక్రటరీ బడగల బాలచంద్రుడు, బమ్మిడి సంతోష్, అల్లు రమణ, మన్మధరావు, ఖగేష్ దొర, ఎర్రయ్య, ముఖుందా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అంబులెన్సులోనే ప్రసవం



**సీతంపేట, ఫిబ్రవరి 8(వార్త):** సీతంపేట మండలంలో కొండాడ గ్రామ పంచాయతీ పరిధిలోని లాడ గ్రామానికి చెందిన గర్భిణీ ఆరిక సులోచన మార్గ మధ్యంలో అంబులెన్సులో అబ్బాయికి జన్మనిచ్చింది. ఈ క్రమంలో ఆమెను త్వరితగతిన సీతంపేట ప్రభుత్వ ఆసుపత్రికి అదే అంబులెన్సులో తరలించారు. సీతంపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు అంబులెన్సు చేరుకున్నారు. చాలా సమయం వరకు ఆసుపత్రి సిబ్బంది స్పందించలేదని ఆమె భర్త ఆరిక గంగారావు ఆవేదన వ్యక్తం చేశారు.

# విధి నిర్వహణలో సేవలకే అవార్డులు



**పలాస, ఫిబ్రవరి 8(వార్త):** ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని, అవార్డు లభిస్తాయని గిరిజన జిల్లా జేఏసీ అధ్యక్షులు సవర రాంబాబు అన్నారు. పలాసలో ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పలాస సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేస్తున్న అధికారులకు ప్రభుత్వం ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సవర జగన్నాయకులు, సవర మోహనరావు, చిరంజీవి, సవర దావీదులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు గిరిజన ఉద్యోగులకు ప్రభుత్వ శాఖల్లో మంచి గుర్తింపునివ్వడం, అవార్డులు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి అవార్డులు ప్రకటించడం ద్వారా ఉద్యోగులు మరింత ఉత్సాహంగా పని చేస్తారని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు పెద్దింటి ఈశ్వరరావు, లోకేశ్వరావు, సవర శ్రీరంగులు, చంద్రశేఖర్, రామారావు, సిద్దు, అంగధుడు, సీతమ్మ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# బైక్ నుంచి జారి వృద్ధురాలికి తీవ్ర గాయాలు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 8(వార్త):** ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన 70 సంవత్సరాలు వృద్ధి మహిళ , మనవరాలు డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న సమయంలో చింతాడ సంత సమీపంలో జారిపడి తీవ్ర గాయాలు పాలయ్యారు. అదే సమయంలో అటువైపుగా వస్తున్న రెడ్ క్రాస్ సిబ్బంది కే సత్యనారాయణ, జి పవన్ కుమార్ గమనించి వారి దగ్గర కు చేరుకొని ఫస్ట్ ఎయిడ్ వైద్య సహాయం అందించారు. డ్రెస్సింగ్ చేసి అందుబాటులో ఉన్న పరిశుభ్రమైన గుడ్డలతో బ్యాండిజిస్ కట్టడం జరిగినది. ఈ పరిణామం గమనించిన మనవరాలు కూడా షాక్ కు గురైంది. లక్షణాలు గమనించిన రెడ్ క్రాస్ సిబ్బంది యాంటీ షాక్ పొజిషన్ ద్వారా రికవరీ చేయడం అయినది. అవసరమైన సహాయం కొనసాగిస్తామని, మనోధైర్యం కలిగించడమైనది. తరువాత 108 కి ఫోన్ చేసి ప్రభుత్వ అంబులెన్స్ ను రప్పించి వారిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, శ్రీకాకుళంకు తరలించారు.

## చెరువులో మృతదేహమై తేలిన రిటైర్డ్ ఆర్మీ జవాన్



**పలాస, ఫిబ్రవరి 8(వార్త):** ప్రమాదవశుత్తు కాశీబుగ్గ చిన్న బ్రాహ్మణ వీధి సమీపంలోని రాధా క్రాంత చెరువులో రికార్డు ఆర్మీ జవాన్ మృతి చెందాడని కాశీబుగ్గ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు చెరువులో పడి మునిగిపోయారన్న సమాచారంతో,పోలీస్,ఫైర్ శాఖల సిబ్బంది, స్థానికుల సాయంతో ముమ్మర ప్రయత్నం చేసి, గాలింపు చేపట్టగా మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడు రిటైర్డ్ ఆర్మీ జవాన్ సిగలపల్లి కోటేశ్వరరావు(42)గా గుర్తించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, పోస్టుమార్టంకి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8(వార్త):** నౌపడ- వెంకటాపురం వెళ్లే రహదారిలో శెలగపేట సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సున్నాపెల్లి గ్రామానికి చెందిన కొండాల. గణేష్ కు గాయాలయ్యాయి. దేవుణ్ణి దర్శించుకోవడానికి వజ్రపుకొత్తూరు మండలం కంబాలరాయుడుపేట గ్రామానికి కుటుంబ సభ్యులతో ద్విచక్ర వాహనం మీద గణేష్ బయలుదేరారు. మార్గమధ్యంలో శెలగపేట వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్ కు డి కొట్టడంతో గణేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయాల పాలైన గణేశుని టెక్కలి జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే రోడ్డు పక్కన చెత్త కుప్పలుగా ఉన్న వాటిని మంట పెట్టడంతో వచ్చిన పొగ వల్లనే ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నౌపడ ఎస్సై నారాయణస్వామి తెలిపారు.

## నిఖిల్‌కు ప్రశంసాపత్రం

**సోంపేట, ఫిబ్రవరి 8 (వార్త):** సోంపేట మండలం ఎర్ర ముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భర్తు నిఖిల్ రాష్ట్ర స్థాయిలో ఈనెల 22న జరిగిన ఆన్లైన్ ఈఈ మెరిట్ టెస్టులో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి నట్లు హైస్కూల్ హెచ్ఎం అనంత తెలిపారు. శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి బహుమతులు పంపిణీ కార్యక్రమం రూ 6000 నగదు బహుమతితో పాటు షీల్డ్, ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ చేతుల మీదుగా అందుకున్నాడు. నిఖిల్‌ను పాఠశాల కమిటీ ఛైర్మన్ తోట యాదవరావు, రిటైర్డ్ హెచ్ఎం అంబటి కృష్ణమూర్తి, ఎర్ర ముక్కాం, తోటవూరు గ్రామ యువజన సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.




## వెంకన్న సన్నిధిలో విభూది

**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 8 (వార్త):** అరసవల్లి సమీపంలోని రమ్యతిరుమల ఆలయంలో వేంకటేశ్వరస్వామిని, అష్టలక్ష్మి అమ్మవారిని టీడీపీ రాష్ట్ర నాయకులు విభూది సూరిబాబు దంపతులు శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కరి రంగనాద వేణుమాధవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం స్వామి వారి జ్ఞాపికను విభూది దంపతులకు అందజేశారు.





## ఆదిత్యుడికి రూ.1,00,116ల విరాళం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 8(వార్త):** ఆముదాలవలసకు చెందిన పొడుగు రంగా రావు ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి శాశ్వత అన్నదానం పథకం నిమిత్తం కీ..శే.. పొడుగు వెంకట రమణ(మురళి)) వారి పేరున రూ. 1,00,116లు ఆలయ కార్యనిర్వాహణాధికారి భద్రాజీకి శనివారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి జ్ఞాపికను అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.

## ఆదిత్యుడికి రూ.లక్షవిరాళం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 8(వార్త):** శ్రీకాకుళంకు చెందిన మీడూరి ప్రసాదరావు, సుధా దంపతులు ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి రూ. 1,00,000లు ఆలయ కార్యనిర్వాహణాధికారి భద్రాజీకి శనివారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి, స్వామి వారి జ్ఞాపికను అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.

## పంటను ధ్వంసం చేసిన ఏనుగులు



**భామిని, ఫిబ్రవరి 8(వార్త):** భామిని మండలంలోని కొసలి, ఘనసర, కీసర గ్రామాల పరిసరాల్లో గత కొన్ని రోజులుగా ఏనుగులు తిష్ఠ వేసున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం గ్రామాల్లోని మొక్కజొన్న, గారపుచ్చకాయి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయని రైతులు వాపోతున్నారు. వీటి వల్ల నష్టం జరిగిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సిబ్బంది సూచించారు.

## బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**సారవకోట, ఫిబ్రవరి 8(వార్త):** సారవకోట మండలం బొంతు జంక్షన్ వద్ద రెండు బైక్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. శుక్రవారం బొంతు జంక్షన్ నుంచి హిరమండలం వైపు ద్విచక్ర వాహనంపై రాజేష్, దుర్గాప్రసాద్ వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం వీరిని ఢీకొంది. ఈ ఘటనలో దుర్గాప్రసాద్ కాలు పూర్తిగా విరిగిపోయింది. స్థానికులు సమాచారంతో 108లో క్షతగాత్రులను రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546